# అడల్ట్స్ ఓన్లీ కథ A

# దెయ్యాలున్నాయి

**వసుంధర**


నేను దేవుణ్ణి నమ్మను. పాప పుణ్యాలనూ నమ్మను కాబట్టి నాకు పాపభీతిలేదు.

నేను దెయ్యాన్నీ నమ్మను. ఎందుకంటే నేనే దెయ్యాన్నని ఎందరిచేతో అనిపించుకున్నాను. అలా అన్నవాళ్లలో ఆడపిల్లలు ఎక్కువగా ఉన్నారు.

దేవుడు ఆడదాన్ని శారీరకంగా బలహీనురాలిని చేసాడు. బ్యాలన్సుకోసమో ఏమో ఆడదాన్ని మగాడికి బలహీనతగా చేసాడు. ఆ బలహీనతే ఒకోసారి ఆడదానికి బలమవుతుంది. అయినా ఆ బలాన్నీ మగాడు తన బలంతో జయించే అవకాశాలు బాగా ఉన్నాయనడానికి నేనే నిదర్శనం.

ఆడపిల్లను వశపర్చుకునేందుకు నేను సాధారణంగా సామదానాలనే ప్రయోగిస్తాను. ఆ రెంటితో పని జరగనప్పుడు నా తెలివంతా ఉపయోగించి ఆమెతో ఏకాంతం సంపాదిస్తాను. ఏ పిల్లయినా ఏకాంతంగా నాకు దొరికిందా- దండోపాయానికి లొంగక తప్పదు.

ఆడదాని విషయంలో నాకు వావివరసలు లేవు. ఉచితానుచితాలు లేవు. అందుకే ఎందరో ఆడపిల్లలు నాచేత శృంగార దేవతలనిపించుకుని కూడా నాలో దెయ్యాన్ని చూసారు. అలాంటి శృంగార దేవ



తల్లో ఓ కొత్తగా పెళ్లైన అమ్మాయి కూడా ఉంది. ఆమె నన్ను అన్నా అంది. కాళ్ళు పట్టుకుంది. భోరున ఏడ్చింది. శాయశక్తులా ప్రతిఘటించి ఓడిపోయింది. నేను విజయగర్వంతో నవ్వుతున్నప్పుడు, ''ఇలా ఆడపిల్లలను వేధించినందుకు ఏదో రోజున నిన్ను కామినీ పిశాచి పట్టుకుని పీడిస్తుంది'' అని శాపం పెట్టింది. ఆ తర్వాత ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు విన్నాను.

పాపభీతి లేని నా మనసును ఎందుకో ఆ వార్త కలచివేసింది. మనశ్శాంతి కోసం నా బాల్య స్నేహితుడు సతీష్‌ను కలవాలనుకున్నాను.

సతీష్‌కు అందరిచేతా ఉత్తముడనిపించుకునే లక్షణాలున్నాయి. అతడు దేవుణ్ణి త్రికరణ శుద్ధిగా నమ్ముతాడు. అతడికి మానవాతీత శక్తులమీద గురి ఉంది. జాతకాలను ఎంతలా నమ్ముతాడంటే- జ్యోతిష్కుడు అతడికి నగరవాసం అచ్చిరాదని చెబితే- ఇంజనీరింగు చదువును గాలికి వదిలి పల్లెటూళ్ళో స్థిరపడి వ్యవసాయం చేసుకుంటున్నాడు. అతడు సందిగ్ధావస్థలో పడితే దేవుడు కలలో కనిపించి కర్తవ్యబోధ చేస్తూంటాడు. అప్పుడప్పుడు దెయ్యాలూ, పిశాచాలూ కూడా తటస్థపడి అతణ్ణి చెడ్డ పనులకు ప్రోత్సహిస్తుంటాయిట. వాటినతడు ఆంజనేయదండకం చదివి తరిమేస్తాడుట.

సతీష్‌కి నా లక్షణాలు, మనస్తత్వం తెలుసు. నా ఆలోచనలు తనకు భిన్నమనీ తెలుసు. అయినా వాడు నన్ను దేనికీ తప్పుపట్టడు. ఎవరేం చేసినా దానికి దేవుడి అనుమతి ఉంటుందంటాడు. దైవేచ్ఛ లేకుండా ఎవరూ ఏమీ చెయ్యలేరంటాడు.

ఈ మాటలు నాకు సంతోషాన్ని కలిగిస్తాయి. నేను దేవుణ్ణి నమ్మకపోవచ్చుకానీ నా కార్యకలాపాలకు దేవుడి అను

మతి ఉందంటేనే నాకు ఆనందంగానే ఉంటుంది. అయినా మనసు పీకడం వల్ల, ''నీ వల్ల ఇతరులకు హాని లేదు. నావల్ల ఉంది. దేవుడు మంచినే ప్రోత్సహిస్తాడంటారు. అలాంటప్పుడు ఆయన నా ద్వారా కొందరికి హాని చేయించవచ్చా?'' అని సతీష్ని అడిగాను.

''మనిషి సినిమా తీస్తాడు. రక్తి కట్టడానికి అందులో మంచితోపాటు చెడ్డనూ మేళవిస్తాడు. ఈ ప్రపంచం దేవుడి సినిమా. మనమందరం ఆయన నడిపిస్తున్న పాత్రలం'' అన్నాడు సతీష్.

''అలాంటప్పుడు నేను విలన్ని అవుతాను. కానీ కొందరు నన్ను దెయ్యం అంటారు. అది న్యాయమా?''

''సమయం, సందర్భాన్ని బట్టి మనం మనుషుల్ని పువ్వులతో, కొండలతో, చంద్రుడితో, సూర్యుడితో, దేవుడితో పోలుస్తూంటాం. అలాగే దెయ్యాలతోటీ, రాక్షసులతోటీనూ! నువ్వు చేసేది నీకు న్యాయమనిపిస్తే- వాళ్ళనేది వాళ్ళకూ న్యాయమే అవుతుంది. అంత మాత్రాన నువ్వు దెయ్యానివై పోవు''

''కానీ ఒకోసారి నేను దెయ్యాన్ని అని నాకే అనిపిస్తూంటుంది'' అన్నాను వాడేమంటాడోనని.

సతీష్ వెంటనే ఆంజనేయ దండకం చదివాడు.

నేను దేవుణ్ణి నమ్మను కానీ ఆ దండకం చాలా ఇష్టం. అది మైకేల్ జాక్సన్ పాటలా గొప్ప లయను కలిగి ఉంటుంది. ఆ పదాలు కూడా శ్రీశ్రీ కవిత్వంలా స్పందనను కలిగిస్తాయి.

దండకం పూర్తి చేసి ''నీకు భయమేసిందా?'' అన్నాడు సతీష్. లేదనగానే, ''అయితే నువ్వు దెయ్యానివి కాదు'' అన్నాడు.

నాకు చాలా సంతోషం కలిగింది. నేను దెయ్యాన్ని కాదనడానికి ఎంత సింపుల్ టెస్టు!

ఆ వివాహిత యువతి నన్ను శపించి తనువు చాలించేక- మళ్ళీ ఎందుకో నేను దెయ్యాన్నా అనిపించింది. దెయ్యం టెస్టు చేయించుకోవాలనే సతీష్ దగ్గరకు వెళ్ళాను.

నేను సతీష్ దగ్గర ఏమీ దాచను. పూసగుచ్చినట్లు జరిగింది చెప్పాను. సతీష్ నిట్టూర్చి ''నీ కారణంగా ఓ ఆడపిల్ల ఆత్మహత్య చేసుకుందంటే నీలో ఎంతో కొంత దెయ్యపుటంశ ప్రవేశించి ఉండాలి'' అన్నాడు.

''మరి-ఆ పని దేవుడే నా చేత చేయించి ఉండొచ్చుగా- ఆమెను ఆత్మహత్య చేసుకోమనీ దేవుడే చెప్పి ఉండొచ్చుగా'' అన్నాను.

''ఈ ప్రపంచంలో మనం చేసేదేమీ లేదు. అంతా దేవుడే చేయిస్తాడు. ఆయన మనకు అన్ని రకాల ఆకర్షణలూ పెట్టాడు. మంచి చెడ్డలను తెలుసుకోగల విచక్షణనూ ఇచ్చాడు. పంది బురద మెచ్చు పన్నీరు మెచ్చునా అన్నాడు వేమన. మనిషిలో పంది లక్షణాలుంటే బురదవైపు పరుగులు తీస్తాడు. ఏది బురదో, ఏది పన్నీరో అది ఏ మనిషి కామనిషి నిర్ణయించుకుంటాడు. అందుకు దేవుడి ప్రోత్సాహం ఉన్నప్పటికీ ఫలితం మాత్రం మనిషే అనుభవిస్తాడు. అందుకని దేవుడి అనుమతితో చేసే పనులే అయినా మనిషి వివేకాన్నీ, విచక్షణనూ, సామాజిక ధర్మాన్నీ దృష్టిలో ఉంచుకోవాలి'' అన్నాడు సతీష్.

ఈ దైవ భక్తులతో ఇదే సమస్య. చెడ్డ పనులు చేయించేది దేవుడే అయినా ఆ తప్పుమాత్రం దేవుడిది కాదు మనిషిది.

''మరి నాకు దెయ్యం టెస్టు చెయ్యవూ?'' అన్నాను.

సతీష్ వెంటనే ఆంజనేయదండకం చదివాడు. ఇదివరకటిలా నాలో పరవశం కలగలేదు. నా శరీరంలో సన్నని వణుకు. మనసులో భయం. సతీష్ సింపుల్ టెస్టు నన్ను దెయ్యాన్ని చేస్తూంటే ''ఆపు'' అన్నాను కంగారుగా.


సతీష్ దండకం మధ్యలో ఆపి నా వంక సూటిగా చూసి, ''నిన్ను వీరదాసుకి చూపించాలి తప్పదు'' అన్నాడు.

వీరదాసు గురించి సతీష్ నాకు గతంలో చెప్పి ఉన్నాడు. మనందరికీ తెలిసిన ప్రపంచం ఒకటైతే వీరదాసుకు తెలిసినవి రెండు ప్రపంచాలు. ఆ రెండో ప్రపంచంలో దెయ్యాలు మాత్రమే ఉంటాయి. అవి మానవ ప్రపంచం మీద ఎప్పుడెలా దాడి చేస్తాయో, ఆ దాడులనెలా తిప్పికొట్టాలో వీరదాసుకి బాగా తెలుసు.

అలాంటి మంత్రగాళ్ళు ఊరూరా ఉంటారు. ప్రజల మూర్ఖత్వాన్ని తెలివిగా సొమ్ము చేసుకుంటారు. అదంతా నాకు బాగా తెలిసినా కొంత కుతూ


## మార్పు

కొరుకుడు పడని తార నేహా అంటున్నారంతా. జూలీ సినిమా తర్వాత ఆమె లైఫ్ స్టైల్ మారిపోయింది. ఇప్పుడు ఆమె తన క్రేజ్‌ని పెంచేసుకుంటోంది. సింపుల్‌గా జీవించడం తనకి ఇష్టం అంటోంది నేహా. అయితే ఇక్కడికొచ్చిన తర్వాత అలా ఉండడం కుదరడం లేదు. నేహా అంటే ఇప్పుడు అభిమానులు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారు. దటీజ్ నేహా!



హాలం, రవంత బలహీనత, సతీష్‌పై గౌరవం వగైరాలు కలిసి ప్రోద్బలించగా- సతీష్‌తో వీరదాసు ఇంటికి వెళ్ళాను.

బయటకు చూస్తే వీరదాసుది పెంకుటిల్లేకానీ లోపల అడుగుపెట్టగానే పెద్దహాలుంది. దాన్నిండా గోడలకు నరాల్లో వణుకుపుట్టించే రూపాలతో పిశాచి బొమ్మలు. హాలు మధ్యలో ఓ పెద్ద కుర్చీలో కూర్చున్నాడు వీరదాసు. భారీకాయం. బుర్రమీసాలు, నుదుట పొడవాటి ఎర్రనిబొట్టు. అలాంటి బొట్టే కనుపాపలకూ పెట్టుకున్నాడా అనిపించేటంత ఎరుపు కళ్ళలో. గొంతు బొంగురుగా ఉంది.



అతడి ఎదుట ఎముకల పోగులాంటి యువకుడున్నాడు.

''నిన్ను కామినీ పిశాచి పట్టింది. నిన్ను రక్షించే మార్గం లేదు. పరిస్థితి చెయ్యి దాటిపోయింది. చేయగలిగిన మంచి పనులు చేస్తూ చావు కోసం ఎదురు చూడు. వచ్చే జన్మలోనైనా ఇలాంటి అవస్థ తప్పుతుంది.''

వీరదాసు నోటివెంట వచ్చిన ఈ మాటలు విని ఆ యువకుడు దిగులుగా, నీరసంగా అక్కణ్ణించి వెళ్ళిపోయాడు.

అప్పుడు వీరదాసు నన్ను చూసాడు. చూస్తూనే, ''ఓ పిల్ల చచ్చి కామినీ పిశాచమై నిన్ను సాధించాలని చూస్తోంది. సమయానికే వచ్చావు. నిన్ను ప్రమాదం నుంచి రక్షించగలను. వెయ్యి రూపాయలవుతుంది. సరేనా?'' అన్నాడు.

సతీష్ చటుక్కున ముందుకు వెళ్ళి ''ఎంతైనా ఫరవాలేదు. ఎన్నాళ్ళు పడుతుంది?'' అన్నాడు.

''పూజ చేయాలి.. మూడు రోజులు పడుతుంది'' అన్నాడు వీరదాసు.

''నేను నిన్ను చూడాలని వచ్చాను. దెయ్యాలు నువ్వు పిలిస్తే పలుకుతాయిట కదా.. ఓ దెయ్యాన్ని పిలిచి చూపిస్తావూ?'' అన్నాను.

వీరదాసు నవ్వి, ''నేను చూపడమెందుకూ? మూడ్రోజుల పూజా జరక్కపోతే నువ్వెలాగూ చూస్తావు కామినీ పిశాచాన్ని'' అన్నాడు. అతడి నవ్వు వికటంగా వుంది.

''ఎక్కడో చెప్పు చూడాలని నాకు మహా ఆత్రుతగా ఉంది'' అన్నాను.

''అలా కంగారుపడకు. అదే నిన్ను వెతుక్కుంటూ వస్తుంది. ఇక్కడ పూజ జరిపించి తాయెత్తు కట్టుకున్నావా సరేసరి- లేదా కామినీ పిశాచి వల్లో పడిన ఇందాకటి కుర్రాణ్ణి చూసావుగా- వాడి గతే నీకూ పడుతుంది''

వీరదాసు ఏమంటే అది జరుగుతుందని సతీష్ కలవరపడ్డాడు. పూజ చేయడానికి ఒప్పుకోమని అతడు నన్ను బతిమలాడాడు. నేను వినకుండా ''అయ్యో! కామినీ పిశాచిని చూడాలన్నది నా కోరిక. ఇంకా చెప్పాలంటే జీవితాశయం. పూజ చేయించి ఆ అవకాశాన్ని పోగొట్టుకోను'' అన్నాను.

''వనిత శాపముంది. ఎందుకొప్పుకుంటాడూ- చేసుకున్న వారికి చేసుకున్నంత మహాదేవ'' అన్నాడు వీరదాసు. వెయ్యి రూపాయలు బేరం పోయిందన్న ఆక్రోశం ధ్వనించిందా గొంతులో.

నేను, సతీష్ అక్కణ్ణించి వెనక్కు వెళ్ళాం. ఇల్లు చేరేక సతీష్ నాకో ఫోటో ఆల్బం చూపించాడు. దాన్నిండా అందమైన ఆడవాళ్ళ ఫోటోలున్నాయి. ఒకో ఫోటోనే చూపిస్తూ, ''శ్రద్ధగా చూడు. నీకేమనిపించిందో నిస్సంకోచంగా చెప్పు'' అన్నాడతడు.

అందులో కొందరు అసహ్యంగా ఉన్నారు. కొందరు బాగున్నారు. కొందరిని అనుభవించాలనిపించింది. అరమరికలు, సంకోచం లేకుండా ఉన్నదున్నట్లు సతీష్‌కు చెప్పాను. అతడు కలవరపడ్డాడు. నెమ్మదిగా, ''వీటిలో ఓ పవిత్రమూర్తి ఫోటో ఉంది. ఆ ఫోటో చూడగానే అప్రయత్నంగా చేతులు జోడిస్తాం. ఆమె పై వాంఛ కలిగిందంటే- ఆ మగాడిపై కామినీ పిశాచి ప్రభావం ఉన్నట్లే. కామినీ పిశాచి భయమున్నవాళ్ళు సాధారణంగా వీరదాస్‌ను కలుస్తారిక్కడ. అతణ్ణే నమ్మని వారు నా దగ్గరకు వచ్చి ఈ ఆల్బంలో ఫోటోలు చూసివెడతారు. ఇంతవరకూ నా దగ్గరకు వచ్చినవారెవ్వరికీ ఆ పవిత్రమూర్తిపై వాంఛ కలగలేదు. నీకు కలిగింది. అంటే నీమీద దెయ్యం ప్రభావం పడిందనే అనుకోవాలి.

## ఫోనో ఫోబియా


**క్రికెటర్ యువరాజ్‌సింగ్‌తో వ్యవహారం గురించి అంతా కోడైకూస్తుంటే ఆమె మాత్రం చాలా హేపీగా ఉంది. ముంబైలోని కొన్ని ప్రాంతాల్లో వీరు చెట్టాపట్టాలేసుకు తిరుగుతోంది. ఏమైనా క్రికెట్ మ్యాచ్‌లు ఉన్నప్పుడు మాత్రం ఆమె అతనికి దూరంగా ఉంటుందని వినికిడి. జనం ఎలా కామెంట్‌లు చేస్తున్నా ఆమె మాత్రం చాలా హేపీగా ఉంది. అందుకే ఆమెని చూసిన జనం అంతా ఆమె ఇలా ఎలా ఉండగలుగుతోందోనని ఆశ్చర్యపడుతున్నారు. మొబైల్‌పై వీరు గంటల తరబడి మాట్లాడేసుకుంటున్నారట. ఇంతగా మాట్లాడుకునేవి ఏముంటాయో మరి!**



నా మాట విను. వీరదాసు చేత పూజ చేయించి తాయెత్తు కట్టించుకో'' అంటూ నచ్చజెప్పబోయాడు.

నేను నవ్వుతూ, ''నువ్వు నమ్మిన దేవుడు నన్ను పూజ వద్దంటున్నాడు'' అన్నాను.

''ఆ పవిత్రమూర్తిపై వాంఛ కలిగిందంటే-ఛా-నిజంగానే నువ్వు శాపగ్రస్థుడివి. వీరదాసు అబద్ధం చెప్పలేదు'' గొణుక్కుంటున్నట్లు బాధగా అన్నాడు సతీష్.




''ఇంతకీ ఆ పవిత్రమూర్తి ఎవరో చెప్పు. స్వయంగా కలుసుకుని ఆమె పవిత్రతను టెస్ట్ చేస్తాను'' అన్నాను కుతూహలంగా.

''అది దేవ రహస్యం. ఎవరికీ చెప్పకూడదు'' అన్నాడు సతీష్.

నేను సతీష్ దగ్గర సెలవు తీసుకుని పట్నానికి వచ్చాను. అది కామినీ పిశాచి ప్రభావమో, నాలోని పట్టుదలో- నా మనసు ఆమెతో అనుభవానికై తహతహలాడుతోంది. అలాంటి సమయంలో ఒకరోజున నా మిత్రుడు శంకరంతో కలిసి బీచి వద్ద కూర్చుని కనిపించిన అమ్మాయిల మీద వ్యాఖ్యలు చేస్తున్నాను. నా వ్యాఖ్యలు వినడం శంకరానికెంతో యిష్టం. తాను చేయలేని పని ఇతరుల చేత చేయించి వినోదించే మనస్తత్వం వాడిది. అప్పుడు నాకో అమ్మాయి కనిపించింది. ఆమె అందం నా ఊహకు మించి పోవడంతో ''పిట్ట బాగుందే-మనూరికి కొత్త అనుకుంటాను'' అన్నాను.



నేను చెప్పేదాకా శంకరం దృష్టి అటు పడలేదు. వాడా అమ్మాయిని చూస్తూనే ''అమ్మో..అటు చూడకు. అది కామినీ పిశాచి'' అన్నాడు. భయం వాడి కళ్ళలో ఉంది.

ఉలిక్కిపడి ''కామినీ పిశాచాలు నిజంగా ఉంటాయని నాకు తెలియదు. ఉంటే అలాంటి పిశాచాన్ని పట్టాలని నా ఆశ. ఇంతకీ ఈ పిల్ల కామినీ పిశాచమని నీకెలా తెలుసు?'' అన్నాను.

''జగదీష్ చెప్పాడు. ఓసారి పలకరించేట్ట. వెంటనే రూముకి ఆహ్వానించిందిట. తెలియక వెళ్ళేట్ట. తర్వాత జడుసుకుని వచ్చేసాడు. నాలుగు రోజులు జ్వరం ఏమిత్రా అంటే విషయం చెప్పాడు''

''ఆడపిల్ల ఆదిశక్తి. పరమశివుడి అంశ ఉంటేనే లొంగుతుంది. వాడేం చూసి జడుసుకున్నాడో''

''రూములోకి వెళ్ళగానే ఆ పిల్ల పిశాచంలా మారిపోయిందిట'' శంకరం కళ్ళలో భయం పెరిగింది.

ఆ మాటలు నమ్మలేక ఆ పిల్లను చూస్తే మాక్కాస్త దూరంగా ఇంకా అక్కడే నిలబడి ఉంది. పచ్చగా మిసమిసలాడిపోతోంది వళ్ళు. శిల్పులు మెచ్చే అవయవ సంపద. ఆమెను తాకడం కోసమే సముద్రుడు అలలతో ముందుకు విరుచుకుపడుతున్నాడా అనిపిస్తుంది.

నేనిక ఆగలేకపోయాను. శంకరం వారిస్తున్నా వినకుండా వెళ్ళి ఆమెను సమీపించాను. శంకరం నాతో రాకుండా అలా దూరంగా ఉండిపోయాడు. నేనామెతో ''హలో, మిమ్మల్నెక్కడో చూసాను'' అన్నాను:

ఆమె నవ్వి ''ఎక్కడో గుర్తు చేస్తాను. నాతో వస్తారా?'' అంది.

నేను వెనక్కు తిరిగి శంకరానికి బై చెప్పాను. వాడి సైగలు పట్టించుకోకుండా ఆమెతో వెళ్ళాను.

ఊరికి కాస్త దూరంగా ఓ టూ బెడ్రూం బంగళా ఆమెది. అది చేరడానికి నా మోటార్ బైక్ మీద నిస్సంకోచంగా కూర్చుందామె. ఓ చేత్తో నన్ను వాటేసుకుంది. దారి పొడుగునా తియ్యటి కబుర్లు చెప్పింది. బంగళా చేరుకునే దాకా ఆమె స్పర్శ నన్నెంతో సుఖ పెట్టింది. అయినా నేను సంస్కారాన్ని ప్రదర్శించాను.

ఇంటి తాళం తీసిందామె. తలుపు తెరవగానే ఎదురుగా గోడకు ఓ భయంకర రాక్షసి పోస్టర్ ఉంది. అది చూసి నేను ఉలిక్కిపడితే, ''శూర్పణఖ-మా కులదైవం'' అందామె.

'ఆమె నిజంగా కామినీ పిశాచమా లేక నన్ను భయపెడుతోందా?' అనుకుం

## దేవుడిదయ


**'దేవుడి దయ వల్ల నా ఫిల్మ్ కెరీర్ చాలా బాగుంది. నాకెన్నో అవకాశాలొస్తున్నాయి. అవకాశాలు వస్తున్నాయి కదా అని అన్నిటికీ ఓకే అనడం లేదు. ఆచితూచి స్పందిస్తున్నాను' అంటోంది భూమిక. సింహాద్రి తర్వాత ఆమె కెరీర్‌లో చాలా మార్పులు వచ్చాయి. ఇప్పుడు రవితేజతో ఆమె నటిస్తున్న నా ఆటోగ్రాఫ్ చిత్రం తనకి మంచి పేరు తెస్తుంది అంటోంది. 'ఈ చిత్రంలో నా పాత్ర చాలా నాచురల్‌గా ఉంటుంది. పాత్ర ప్రతిఒక్కరికీ చిరపరిచితం అన్నట్టుగా ఉంటుంది' అని చెబుతోంది. చూద్దాం.**

టూనే బింకంగా, ''మా కులదైవం కంసుడు. మనకెక్కడో బంధుత్వమున్నట్లుంది'' అన్నాను.

ఆమె నవ్వి, ''అలా సోఫాలో కూర్చోండి. ఇప్పుడే వస్తాను'' అంటూ పక్కనున్న గదిలోకి నడిచింది. ఆమె గది గుమ్మం చేరాక ''నేనూ రావచ్చా!'' అన్నాను.

ఆమె వెనక్కు తిరిగింది. నా గుండెల విసిపోయాయి.

అప్పుడామె ముఖం పరమవికృతంగా ఉంది. నోట్లోంచీ పెద్ద పెద్ద కోరలు..




వీరదాసు హెచ్చరిక, సతీష్ అభిప్రాయం-ఒకే సారి నా చెవుల్లో గింగురుమన్నాయి. ఆమె వెనక్కు తిరిగి గదిలోకి వెళ్ళిపోయింది. కాసేపెదురుచూసాను. వెనక్కు వస్తుందేమోనని. ఎప్పటికీ రాక పోగా నేనే ధైర్యం చేసి గదిలోకి వెళ్ళాను.

## గొప్పలు

'తనకు మాలిన ధర్మం మొదలు చెడ్డ బేరం' అంటారు పెద్దలు. కొంతమంది ఈ సూత్రాన్ని బాగా పాటిస్తారు. అలాగే ఆత్మ స్తుతి అంటే కూడా వీరికెంతో మక్కువ. గర్ల్ ఫ్రెండ్ తార అమృతా అరోరా ఇప్పుడు తానో క్రేజీ, కూల్, సెక్సీ తారగా తనని తాను అభివర్ణించుకుంటోంది. 'గర్ల్‌ఫ్రెండ్ సినిమా తర్వాత నాకు కొత్త ఇమేజ్ వచ్చింది. ఇప్పుడంతా నన్నో సెక్సీ తార అంటున్నారు. అన్నట్టు నాకు సెక్సీగా నటించడం అంటే ఎంతో ఇష్టం' అంటోంది. ఆమె ఇమేజ్ ఏపాటిదో త్వరలో తేలిపోతుందిలే అంటున్నారు ఇండస్ట్రీ జనం.

అక్కడ మంచం మీద కూర్చుని ఏదో ఆలోచిస్తోందామె. అలికిడికి ఉలిక్కిపడి నా వైపు తిరిగి, ''మీరింకా ఇక్కడే ఉన్నారా?'' అంది. ఆమె బీచి దగ్గర ఎంత అందంగా ఉందో ఇప్పుడూ అంత అందంగానూ ఉంది.

''ఇందాకా మీరు మాస్కు వాడారు కదూ?'' నవ్వుతూ అడిగాను.

''మీరు చాలా ధైర్యవంతులు. కానీ దయుంచి వెళ్ళిపోండి'' అందామె.

''మీరు రమ్మన్నారని వచ్చాను. కానీ పొమ్మన్నారని పోను''

''ప్లీజ్ అర్థం చేసుకోండి. శృంగారం నా తనువుకూ, మనసుకూ పడదు. కానీ నా అందం చూసి కొందరు నన్ను వేధిస్తూంటారు. తుంటరి యువకుల్లో భయం పుట్టడం కోసం నన్ను నేను కామినీ పిశాచిగా ప్రచారం చేసుకుంటున్నాను. ఆ ప్రచారానికి ప్రాణం పోయడానికే అడపాదడపా బీచ్‌కి వచ్చి-మీవంటి వారిని ఎన్నుకుని నా దారికి తీసుకొచ్చి భయపడి పారిపోయేలా చేస్తూంటాను. నా దురదృష్టం కొద్దీ మీరు చాలా ధైర్యవంతులు. మిమ్మల్ని ప్రతిఘటించే బలం నాకు లేదు. కానీ నాకు నరకప్రాయంగా తోచే శృంగారం గురించి మరచిపోయి ఇక్కణ్ణించి వెళ్ళిపోవలసిందిగా మిమ్మల్ని ప్రార్థిస్తున్నాను'' అంటూ రెండు చేతులూ జోడించిందామె.



ఆ యింట్లో మేమిద్దరమే! ఆమెకు శృంగారం పట్ల విముఖత. నాకు దండోపాయం మజా.

''నువ్వు కామినీ పిశాచివని నేను కూడా ప్రచారం చేసిపెడతాను. కానీ కామినీ పిశాచి ఏం చేస్తుందో నీకూ తెలియాలిగా..అందుకే..'' అంటూ జోడించి ఉన్న ఆ రెండు చేతులూ పట్టుకున్నాను.

ఆమె బ్రతిమాలుకుంది. లెక్క చేయలేదు. తిట్టింది. పట్టించుకోలేదు. ప్రతిఘటించింది. నా బలహీనత బలం ముందు ఆమె బలం బలహీనమైంది. ఆమెను అణువణువూ ఆబగా అనుభవించాను. నాకు కలిగిన తృప్తికి ఆప్యాయంగా ఆమెను నిమురుతూ, ''శృంగారమంటే విముఖత అన్నావు. నాకు మాత్రం నీవు శృంగార దేవతగా కలకాలం గుర్తుండిపోతావు'' అన్నాను.

అప్పుడామె ''కామినీ పిశాచిగా కూడా గుర్తుండిపోతాను'' అంటూ అదోలా నవ్వింది. ఆ నవ్వు పిశాచి నవ్వులాగే ఉండడంతో నా వళ్ళు గగుర్పొడించింది.

''ఏమన్నావ్?'' అన్నాను.

''నా శరీరంలోనూ కోర్కెలు బుసలు కొడుతున్నాయి. కానీ కామినీ పిశాచిని కదా..నన్ను చేరిన వాడికి సర్వనాశనం తప్పదు. మంచివాళ్ళను మోసం చెయ్యలేక నీవంటి దుర్మార్గులకోసం వలలు పన్నుతూ నా కోర్కెలు తీర్చుకుంటున్నాను. ఇందులో నా తప్పేం లేదు. చేసుకున్నవారికి చేసుకున్నంత మహాదేవ'' అని ''ఒక్క విషయం గుర్తుంచుకో..ఈ యింటి తలుపులు నీకోసం ఎప్పుడూ తెరిచే వుంటాయి. నువ్వు మళ్ళీ మళ్ళీ రావచ్చు'' అందామె.

ఆ అందగత్తెను కామినీ పిశాచిగా ఊహించుకుందుకు నాకు మనస్కరించదు. కానీ ఆమెకు ఎయిడ్సు ఉందని తెలిసేక 'నిన్ను రక్షించే మార్గంలేదు' అన్న వీరదాసు మాటలోని భయంకర యదార్థం గ్రహింపులోకి వచ్చింది.

☆